




తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








సంపుటి - 04 సంచిక - 306 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ సోమవారం 16 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-


### కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామికి

# పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ



**తిరుపతి అక్షర విజేత,**

అనంతరం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రదక్షిణం చేసి గర్భాలయంలో స్వామివారికి వస్త్ర సమర్పణ చేశారు. దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ టీటీడీ ఈవోను సన్మానించారు.

**తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ..**

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతా నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు అన్నికూడా నిండిపోయి కృష్ణతేజ గెస్ట్‌హౌజ్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో స్వామివారి దర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.నిన్న స్వామివారిని 80,735 మంది భక్తులు దర్శించుకోగా 40,524 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.19 కోట్లు వచ్చిందని వెల్లడించారు .

### పాఠాలు కూడా మీరే చెబుతారా

# ప్రొఫెసర్ జగన్?

- మంత్రి సత్యకుమార్
- పాఠాలు కూడా మీరే చెబుతారా ప్రొఫెసర్ జగన్?: మంత్రి సత్యకుమార్
- ఉన్న వైద్య కళాశాలల పరిస్థితిపై మంత్రి సత్యకుమార్ స్పందన
- నాలుగేళ్లయినా ఒక్క కాలేజీ నిర్మాణం పూర్తి చేయలేకపోయారని విమర్శలు
- పులివెందుల కాలేజీలో బోధనా సిబ్బంది కొరత ఉందని వెల్లడి
- పాఠాలు ఎవరు చెప్పాలని నిలదీసిన వైనం



2లో

### ప్రమాదవశాత్తు

# బోటు దగ్ధం..

-1 సురక్షితంగా బయటపడిన ఐదుగురు మత్స్యకారులు



**అక్షర విజేత, అమరావతి,**

ఏపీలోని విశాఖ సముద్రంలో ప్రమాదవశాత్తు బోటు దగ్ధమయ్యింది. ఈ ప్రమాదం నుంచి ఐదుగురు మత్స్యకారులుసురక్షితంగా బయట పడ్డారు. ఆదివారం 5గురు మత్స్యకారులు ఫిషింగ్ బోటులో చేపల వేటకు వెళ్లారు. ప్రమాదవశాత్తు బోటు ఇంజిన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు సముద్రంలో దూకారు. సమీపంలో ఉన్న మరో బోటులో ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు.బోటు దగ్ధం కావడంతో రూ. 40 లక్షల నష్టం జరిగిందని మత్స్యకారులు తెలిపారు. కాగా మత్స్యకారుల పరిస్థితి గురించి మంత్రి అచ్చెన్నాయుడు ఆరా తీశారు. బాధిత మత్స్యకారులు సురక్షితంగా ఉన్నారని అధికారులు మంత్రికి వివరించారు.

## ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్



2

**అక్షర విజేత, అమరావతి,**

ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం సస్పెన్షన్ చేసింది. ముంబై నటి కాదంబరి జెత్వాని పై అక్రమంగా పెట్టిన కేసులో ముగ్గురు ఐపీఎస్‌అధికారులు ప్రమేయం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణ కావడంతో వారిపై చర్యలు తీసుకున్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, విజయవాడ మాజీ సీపీ కాంతారాణా తాతా, విశాల్ గున్ని ని సస్పెండ్

## నారా లోకేశ్‌కు రూ.5 కోట్ల విరాళం చెక్కు అందించిన డాక్టర్ కిరణ్

- ఏపీలో వరద బీభత్సం
- పెద్ద మనసుతో స్పందించిన దివీస్ ల్యాబొరేటరీస్
- తక్షణ సాయంగా రూ.4.8 కోట్లు నగదు బదిలీ
- ఇవాళ రూ.5 కోట్ల చెక్కు అందజేత



2

# మోసం చేయడమే చంద్రబాబు నైజం..

**- మెడికల్ కళాశాల సీట్లను తిప్పి పంపడం దారుణం : వైఎస్ జగన్**

**అక్షర విజేత, అమరావతి,**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై మరోసారి విరుచుకు పడ్డారు. రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు వస్తుంటే సంతోషించాల్సింది పోయి, అవసరం లేదంటూ కేంద్రానికి లేఖ రాయడం చాలా దారుణమని ఎక్స్ వేదిక ద్వారా ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి మొత్తం 8 ప్రశ్నలు సంధించారు.ప్రజారోగ్య రంగాన్ని బలోపేతం చేసే బృహత్తర యజ్ఞానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా తన చేతులతో తానే భంగం కలిగించడం



2

## మోసం చేయడమే చంద్రబాబు నైజం..

అత్యంత హేయం, దుర్మార్గమని పేర్కొన్నారు. పక్క రాష్ట్రాలు కొత్త మెడికల్ కాలేజీలు, ఎంబీబీఎస్ సీట్ల కోసం ప్రదక్షిణాలు చేస్తున్న పరిస్థితుల్లో రాష్ట్రానికి వచ్చిన సీట్లను తిప్పిపంపడం ఏ తరహా పరిపాలనకు నిదర్శనమని నిలదీశారు.నాణ్యమైన విద్య, వైద్యాన్ని ప్రజలకు ఒక హక్కుగా అందించడం అన్నది ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని గుర్తు చేశారు. వైసీపీ హయంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చాం. ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో రూ.8,480కోట్లతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించామని తెలిపారు. దీనివల్ల ప్రభుత్వానికి ఏ రకంగా నష్టం వస్తుంది ?. 2023-24 సంవత్సరాల్లో 5 కాలేజీల్లో తరగతులు ప్రారంభం కావడం నిజం కాదంటారా? తద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా రాష్ట్రానికి రాలేదంటారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.పులివెందుల కాలేజీకి ఎన్ఎంసీ 50 సీట్లు మంజూరు చేస్తే, వద్దంటూ లేఖ రాయడం శోచనీయమని అన్నారు. ఇకనైనా కళ్లుతెరచి, వెంటనే ఎన్ఎంసీకి రాసిన లేఖను వెనక్కి తీసుకోవడంతోపాటు, ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారుల సస్పెన్షన్

చేస్తూ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఈ కేసులో విజయవాడలో పనిచేసిన అప్పటి ఏసీపీ హనుమంతరావు, నాటి ఇబ్రహీంపట్నం సీఐ ఎం సత్యనారాయణపై ఉన్నతాధికారులు వేటు వేశారు. వైసీపీ హయాంలో ముంబైకి చెందిన పారిశ్రామికవేత్తతో కాదంబరి జత్వానికి మధ్య జరిగిన వివాదం పంచాయతీ ఏపీలోని వైసీపీ కీలక నేత వద్దకు వచ్చింది. దీంతో ఆ కీలకనేత పారిశ్రామికవేత్తతో ఉన్న సాన్నిహిత్యం కారణంగా అతడిని కాపాడేందుకు పోలీసుల బాస్‌లను ఉపయోగించాడు. దీంతో పోలీసు అధికారులు జత్వానిపై అక్రమంగ కేసులు పెట్టి తల్లిదండ్రులతో పాటు ఆమెను జైలులో ఉంచారు.అనంతరం ఆమెను బెదిరించి సంతకాలు తీసుకుని కేసును సెటిల్‌మెంట్ చేశారు. అనంతరం ఏపీలో ఎన్నికలు జరుగడం వైసీపీ అధికారం కోల్పోవడం, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నటి జత్వాని కొత్త ప్రభుత్వానికి ఫిర్యాదు చేసింది. దీంతో ముఖ్యమంత్రి స్పందించి విచారణ ఆదేశించడంతో పాటు విచారణ కమి

## నారా లోకేశ్‌కు రూ.5 కోట్ల విరాళం చెక్కు అందించిన డాక్టర్ కిరణ్

మొత్తం రూ.9.8 కోట్లు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్ఏపీలో వరద బీభత్సం పట్ల దివీస్ ల్యాబొరేటరీస్ యాజమాన్యం ఉదారంగా స్పందించింది. వరద బాధితుల సహాయార్థం మొత్తం రూ.9.8 కోట్లు విరాళంగా ప్రకటించింది. ఇప్పటికే రూ.4.8 కోట్ల నగదును తక్షణ సాయం కోసం బదిలీ చేసిన దివీస్ ల్యాబొరేటరీస్ యాజమాన్యం... నేడు మరో రూ.5 కోట్లను అందించింది. ఇవాళ ఏపీ మంత్రి నారా లోకేశ్ ను కలిసిన దివీస్ ల్యాబొరేటరీస్ సీఈవో డాక్టర్ కిరణ్ రూ.5 కోట్ల చెక్కును అందించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని రాష్ట్ర ప్రజలు ఐక్యంగా ముందుకు వస్తున్నారని కొనియాడారు. ఎంతో పెద్ద మనసుతో రాష్ట్రంలోని వరద బాధితుల సహాయార్థం రూ.9.8 కోట్ల విరాళం ప్రకటించిన దివీస్ ల్యాబొరేటరీస్ అధినేత డాక్టర్ మురళీ దివికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. దివీస్ సంస్థ సమయోచిత సాయం, అక్షయ పాత్ర సహకారంతో వరద బాధితులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని, ఈ కష్టకాలంలో వరద బాధితులకు ఈ విరాళాలు తగిన ఆసరా అందిస్తాయని లోకేశ్ వివరించారు.

## నేడు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**అక్షర విజేత, దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం పలు కార్యక్రమాలలో పాల్గొంటారు అని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది తెలియజేశారు. సోమవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఉదయం 10 గం..లకు దేవరపల్లి మండలం యర్నగూడెం లో ఆర్ కన్వెన్షన్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారు అనంతరం దేవరపల్లి మండలం.యదవోలు గ్రామం లో లక్ష్మీ గణపతి హెూమం కార్యక్రమం లో పాల్గొంటారు . మండలం లోని తెలుగుదేశం నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు.

## విజయవాడ వరద బాధితులకు దేవరపల్లి మండలం నుండి

# 12 లక్షల 99 వేల 600 రూపాయలు ఆర్థిక సాయం

### - కృతజ్ఞతలు తెలియచేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

**అక్షర విజేత, దేవరపల్లి**

విజయవాడలో వరద బాధితుల సహాయార్థం. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం ప్రజలు గోపాలపురం నియోజకవర్గ శాసన సభ్యులు మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలోగోపాలపురం నియోజక వర్గంలోనిదేవరపల్లి మండలలోని 13 గ్రామాల ప్రజలు సీ.ఎం. సహాయనిధికి 12 లక్షల 99 వేల 600 రూపాయలు విరాళాన్ని అందజేశారు. వాటి విరాళాలు గాంధీనగరం గ్రామం నుండి 2 లక్షల పదివేలుదేవరపల్లి 2 లక్షలు గౌరీపట్నం లక్ష అరవై వేలు, చిన్నాయగూడెం 1,25,000, పల్లంట్ల లక్ష 20000, ఎర్నగూడెం లక్ష రూపాయలు. దుద్దుకూరు లక్ష రూపాయలు రామన్నపాలెం 74,600, లక్ష్మీపురం 55000, తాజం పూడి 50,000, యాదవోలు 50,000, కురుకూరు 30,000, కృష్ణం పాలెం 25000 వేల రూపాయలు మొత్తం 12 లక్షల 99 వేల 600 రూపాయలు విజయవాడ వరద బాధితుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూవరద బాధితుల కోసం సహాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేసిన గోపాలపురం ఎమ్మెల్యేమద్దిపాటి వెంకటరాజు



## విజయవాడ వరద బాధితులకు సహాయార్థం



**అక్షర విజేత పెద్దకడుబూర్:**

వరద బాధితులకు సహాయార్థం అందించిన మేకడోనా అద్వకేట్ చంద్రయ్య,కల్లుకుంట మాజీ సర్పంచ్ బాలముని స్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి గారికి, పెద్దకడబూరు,మేకడోనా అద్వకేట్ చంద్రయ్య మరియు కల్లుకుంట మాజీ సర్పంచ్ బాలముని స్వామి 5000/- రూపాయలు నగదు అందజేయడం జరిగింది.

## నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు





**బిఅక్షర విజేత మైలవరం ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, ఆరుద్ర అంక వరప్రసాద్ గారి 10 వ వర్ధంతి సందర్భంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి రామరాజ్య నగర్ లో వరద బాధితుల సహాయార్థం నిత్యవసర వస్తువులు బియ్యం మరియు కూరగాయలు పంపిణీ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు.మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి,సౌజన్యంతో అక్కడి వరద బాధితులకు నిత్యవసర వస్తువులను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంకు భారీ స్పందన




**అక్షర విజేత, విస్సన్నపేట**

విస్సన్నపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పి.జె.ఎస్ పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపుకు విస్సన్నపేట పరిసర ప్రాంతాలలో నుంచి భారీ స్పందన లభించింది. ఈ కార్యక్రమాని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ గ్రామానికి చెందిన ఎన్.అర్. ఐ కనకపూడి రామారావు ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయని , ఇలాంటి శిబిరాలు వినియోగించుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి అనారోగ్య బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ క్యాంపు నందు సాధారణ వైద్య నిపుణులు హృద్రోగ నిపుణులు, ప్రసూతి వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు ,చెవి, గొంతు ముక్కు నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. సుమారు 900 పైగా ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు, గోటేటి సుబ్రహ్మ9:32 జూఎ, 15/09/2024ి% ం91 90596 84388: ణ్యేశ్వర రావు, పల్లెపాం రాంబాబు, అప్పికట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేయాలి

### -బొత్స సత్యనారాయణ



**అమరావతి అక్షర విజేత,**

విశాఖ స్టీల్ ప్లాంట్ పై కూటమి ప్రభుత్వం తన విధానాన్ని వెల్లడించాలని శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణడిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్‌ను తెలుగువారి ఆత్మగౌరవం, తెలుగు ప్రజలకు సంబంధించిందని ప్లాంట్‌ను ఉంచుతారా? ఊడగొడుతారో స్పష్టం చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించాలని తెలిపారు. వైసీపీహయాంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకమని చెప్పడం వల్ల ప్రైవేటీకరణ జరుగలేదని వెల్లడించారు. ఎన్డీఏలో బాగస్వామిగా ఉన్న చంద్రబాబు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని సూచించారు. ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వకుండా వైసీపీ పోరాటాలు చేస్తుందని అన్నారు. రాజీనామాలతో ఉపయోగం లేదని పేర్కొన్నారు.

# మానవతా మండల శాఖకు శాంతి రథం ఏర్పాటు చేస్తా

## పారిశ్రామికవేత్త పెనుమత్స సుబ్బరాజు





**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం మానవత సభ్యులందరికీ శుభోదయం. శనివారం మండల మానవతా కమిటీ మానవతా మూర్త సుబ్బరాజు ని కలిసి శాంతి రథం ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఆయన వెంటనే దేవరపల్లి మండల శాఖకు శాంతి రథం ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. వారికి దేవరపల్లి మండల మానవత కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది. సెప్టెంబర్ 16వ తేదీ ఆయన జన్మదినం సందర్భంగా శాంతిరాదాన్ని దేవరపల్లి మండల శాఖ బహూకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బల్ల సూర్యచక్రం జిల్లా కన్వీనర్ కేసు రాజు రాజ్ కుమార్ మండల అధ్యక్షులు కురిసేటి రామరాజు కోశాధికారి తీగల లక్ష్మీనారాయణ మండల కమిటీ చైర్మన్ బండి సూర్య ప్రకాశ రావు వైస్ చైర్మన్ పప్పు వెంకట రామారావు మాజీ అధ్యక్షులు ఈడుపుగంటి నాగేశ్వరరావు మాజీ కార్యదర్శి యలమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. రేపు అనగా 16వ తేదీ 17వ తేదీలు సుబ్బరాజు జన్మదిన సందర్భంగా ఎర్నగూడెంఆర్ కన్వెన్షన్ హాల్ నందు మెగా వైద్య శిబిరం జిఎస్ఎల్ ఆసుపత్రి వారిచే ఏర్పాటు చేశారు. కావున మండల మానవత సభ్యులు వైద్య శిబిరంలో పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించవలసిందిగా కోరుచున్నాము.

# జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో

## సంచార జాతుల వారికి విటమిన్ మాత్రల పంపిణీ

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదివారం చిలకలూరిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న సంచార విద్యార్థుల వారికి వారి ఆరోగ్య అవసరాల నిమిత్తం విటమిన్ మాత్రల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవరకొండ నాగేశ్వరావు పాల్గొని మాత్రలు పంపిణీ చేయడం జరిగింది, ట్రస్ట్ ప్రెసిడెంట్ పూసపాటి బాలాజీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ముఖ్యంగా అనేక ప్రాంతాల్లో తి రుగుతూ ఉండే సంచార జాతుల వారు అనేక అనారోగ్య సమస్యలకు గురి అయ్యే అవకాశం ఎక్కువ ఉంటుంది అని వారి పిల్లలకు పెద్దలకు విటమిన్ మాత్రలు పంపిణీ చేశామని తెలియజేశారు, ముఖ్యంగా చిన్నపిల్లలలో ప్రస్తుతం డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వరాలు అధికంగా వచ్చి ఇబ్బంది పడుతున్నారని వారి కోసం మాత్రలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు జయ జయ సాయి ట్రస్ట్ తరఫున ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో



పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

# నిజాయితీకి, నిబద్ధతకి మారుపేరు

## భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య..

**దేశ నిర్మాణంలో విశ్వేశ్వరయ్య పాత్ర కీలకం.. ఇంజనీర్స్ డే ని పురస్కరించుకొని కొనియాడిన ప్రముఖులు..**

**అక్షర విజేత చిలకలూరిపేట**

చిలకలూరిపేట లైసెన్సుడ్ సర్వేయర్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం చిలకలూరిపేట లైసెన్సుడ్ సర్వేయర్స్ అండ్ ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు ఇంజనీర్ శ్యామ్ మాట్లాడుతూ భారతదేశంలో అనేక ప్రాజెక్టుల నిర్మాణంలోను, పరిశ్రమలలోను, మైసూర్ బ్యాంక్, మైసూర్ శాండిల్ సోప్ వంటివి అనేకం స్థాపించడంలోనూ ఆయన పాత్ర కీలకమైనది అని అన్నారు. నేటితరం ఇంజనీర్స్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. హైదరాబాద్ నిజాం దగ్గర పనిచేసినప్పుడు మూసి నది వరదల నుంచి నగరాన్ని కాపాడేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలో సూచించిన వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఆర్కిటెక్ట్ జబ్బర్ జబ్బార్ అన్నారు. పదవీవిరమణ చేసిన రోజున శ్రీ విశ్వేశ్వరయ్య తన అధికారిక వాహనాన్ని వదిలిపెట్టి నడుచుకుంటూ ఇంటికి వెళ్లారని, ఇలా ఆయన విలువలతో కూడిన సాదాసీదా జీవనాన్నే గడిపారని పలువురు వక్తలు



కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్స్ చంద్ర, శ్రీనివాస్, మధు, న్యాయవాది భాను ప్రసాద్, సాదిక్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా అన్న సమారాధన

**అక్షర విజేత (విజయనగరం**

ప్రతినిధి)వసంత విహార్ లో వినాయకుని అన్నదాన కార్యక్రమంలో చిన్న శీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర పాల్గొన్నారు. విశేష పూజలు అనంతరం అన్నసమారాధన కార్యక్రమం ఆమె చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో వసంత విహార్ వినాయకుని కమిటీ సభ్యులు మరియు చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోటవాసు, చిన్న శ్రీను సోల్జర్ సభ్యులు జగదీష్, చందక శ్రీనివాసరావు, దక్షిణ మూర్తి, సాయి, హేమంత్, సుధీర్, మంత్రి,చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మెగా వైద్యశిబిరం

## ఏర్పాటు చేసిన మానవతావాది సుబ్బరాజు

**అక్షర విజేత, దేవరపల్లి.**

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో ఆర్ కన్వెన్షన్ నందు సెప్టెంబర్ 16సోమ మరియు17 మంగళ వారములలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని యువ పారిశ్రామికవేత్త సామాజిక వేత్త పెన్మెత్స సుబ్బరాజు ఏర్పాటు చేసారు సోమవారం ఉదయం 9గంటలకు నియోజక శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజు వైద్య రక్తదాన శిబిరాలను ప్రారంభిస్తారు వైద్య శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ ఈసీజీ వంటి పలు రకాల పరీక్షలు అవసరం వున్నవారికి నిర్వహిస్తారుజిఎస్ఎల్ వారి సౌజన్యంతో జనరల్ మెడిసిన్ గుండె ఛాతీ స్త్రీల వైద్యం చిన్నపిల్లల వైద్యం చర్మ వ్యాధులు కిడ్నీ వ్యాధులు కీళ్ళు ఎముకలు నరములు చెవి ముక్కు గొంతు కంటి దంత తదితర వైద్యనిపులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎన్టీఆర్ ట్రస్ట్ వారిద్వారా రక్తదాన శిబిరం నిర్వహణ జరుగుతుందని యర్నగూడెం పరిసర గ్రామ ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగించుకోవాలని బస్ స్టాండ్ నుండి శిబిరం వద్దకు ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు చేసామని సుబ్బరాజు తెలిపారు.



# పెద్దకడబూరు మండలం పోలీస్

## స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలలో

### 30వ తేది వరకు పోలీస్ యాక్ట్ అమలు!



**Proceedings issued under section 30 of District Police Act, 1861**
**by the Sub-Divisional Police Officer, Yemmiganur**

**Present: Sri K. SRINIVASA CHARI**

Whereas it has been made to appear that some Political parties, other organizations and communal groups will be taking out processions, conducting public meetings, and assemble at various public places in Peddakadabur PS limits in view of Law-and-order situation prevailed in Kallukunta village of Peddakadabur PS limits of Yemmiganur Sub Division of Kurnool district which may have implication on law & order scenario.

Whereas I am satisfied that if such assemblies, processions and public meetings are not regulated, there is likelihood of breach of peace involving danger to the life of public and damage to the public properties.

Therefore I, K. Srinivasa Chari, Sub-Divisional Police Officer, Yemmiganur promulgate prohibitory orders under section 30 of the Police Act 1861.

It is hereby ordered that, the organizers of any such agency who intend to convene such assemblies or public meetings and to take out any processions in public places, should apply for permission well in advance. Any violation of the above will be unlawful and liable for prosecution and panelized under section 30 of the Police Act.

The order will be in force from **14-09-2024** to **30-09-2024**.

Given under my name and seal of this office.

(K. SRINIVASA CHARI)
Sub-Divisional Police Officer
Yemmiganur

Sub-Divisional Police Officer
YEMMIGANUR-518 360

ఈ నెల 14వ తారీకు నుండి 30.9.2024 వరకు పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుంది. దీని మేరకు రాజకీయ పార్టీలు ఇతర సంస్థలు ఎటువంటి ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు మరియు ధర్నాలు మొదలైన వాటికి కచ్చితంగా పోలీసు పర్మిషన్ తీసుకోవాలి.అట్లు కాకుండా ఎటువంటి చర్యలు చేసిన కూడా జరుగు పరిణామాలకు బాధ్యులగుదురు మరియు చట్టపరంగా శిక్షించబడతారు అని ఎమ్మిగనూరు పోలీసు సబ్ డివిజనల్ పోలీసు అధికారి వారి ఉత్తర్వులు.

# యడ్లపాడు వద్ద రోడ్డు

## ప్రమాదం ఇద్దరు మృతి



**అక్షర విజేత ఎడ్లపాడు**

యడ్లపాడు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు జిల్లా నిడమర్రుకి చెందిన కృష్ణ (31), రవి కిషోర్ (25) అనే ఇద్దరు కారు టైరు పంక్చర్ అవ్వడంతో రోడ్డు మార్జిన్లో టైరు మారుస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వీరిని ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా, మరొక వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేశారు

## చెరువుల పరిరక్షణ సమితి కృషి అభినందనీయం: భీశెట్టి

**అక్షర విజేత (విజయనగరం ప్రతినిధి):** ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పేరుతో గడచిన నాలుగు సంవత్సరాలుగా మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో భీశెట్టి తో సమావేశమైన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి సభ్యులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక చెరువులు ఉన్న జిల్లా ఉమ్మడి విజయనగరం మాత్రమేనని రాజకీయాల అండతో చాలా చెరువులు మాయమై పోయాయని, చెరువులు కాపాడుకోవలసిని కొన్ని రాజకీయ పార్టీల స్థానిక నేతలు,అధికాలు చోద్యం చూస్తూ ఉండిపోయారని,వచ్చే తరానికి సాగునీరు,త్రాగునీరు కొరత రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా అందరూ చెరువులు,కుంటలు,కాలువలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు,ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి చేసే ప్రతి కార్యక్రమంకి లోక్ సత్తాపార్టీ తన సంపూర్ణ మద్దతు ఇస్తుందని భీశెట్టి ప్రకటించారు,జిల్లా ప్రజలు వాస్తవాలను గ్రహించకపోతే విజయవాడ బుడమేరు ఘంటన లాంటి ఘటనలు జరుగుతాయని,కొద్ధిపాటి వర్షాలు కురుస్తున్నా నీరు ని దాచుకోవడానికి తగిన సదుపాయాలు లేక వర్షం నీరు సముద్రంలో కలిసిపోతుందని భీశెట్టి ఆవేదన



వ్యక్తంచేశారు, చెరువుల పరిరక్షణ కోసం స్థానికంగానే యువతను చైతన్య పరచాలని అయన సమితి సభ్యులకి సూచించారు ఈ సమావేశంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు,రాష్ట్ర అధ్యక్షుడు జాగరపు ఈశ్వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహ చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు ఇప్పలవలస గోపాలరావు, బమ్మిడి ఎల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## రాజీయే రాజమార్గం :జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి ఉద్భోద

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి:** రాజయే రాజమార్గమని కేసులను సామరస్య పూర్వకంగా, స్నేహ పూరిత వాతావరణంలో ఎటువంటి వివాదాలు లేకుండా పరిష్కరించే ఏకైక మార్గం లోక్ అదాలత్ అని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు ఛైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. లోక్ అదాలత్ వలన కక్షిదారులకు సమయం, డబ్బు వృధా కాకుండా వారి జీవితాలలో మనః శాంతి కలిగి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. జాతీయ లోక్ అదాలత్‌లో పలు సివిల్, క్రిమినల్ కేసులు, రాజీ పడదగిన కేసులను రాజీ మార్గంలో ఇరు పార్టీల సమ్మతితో శాశ్వతంగా పరిస్కారం చేయడతాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాల్కైన విజయనగరం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలలోని ఉన్న విజయనగరం పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, శృంగవరపుకోట, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, కురుపాం కోర్టులలో కేసులను జిల్లా వ్యాప్తంగా ఒకచోట పరిష్కరించాలని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పరిష్కార దిశగా... ..విజయనగరంలో %-% 1,806 కేసులు, పార్వతీపురంలో %-% 410, బొబ్బిలిలో %-% 762, సాలూరులో %-% 587,శబ్బంగవరపుకోటలో %-% 416, గజపతినగరంలో%-% 634, చీపురుపల్లి పరిధిలో%-% 569, కొత్తవలసలో %-%263,కురుపాంలో 44, మొత్తం 5,491 కేసులను పరిష్కరించడం జరిగిందిందని తెలియజేశారు. . వీటికి సుమారుగా .32 లక్షల రూపాయలు కక్షిదారులకు చెల్లించారు. తద్వారా 10,600 మంది కక్షిదారులు ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమంలో ,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి మరియు ఛైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,రెండవ శ్రేణి జిల్లా న్యాయమూర్తి ఎస్. దామోదర్ రావు, బి. సాయికళ్యాణ్ చక్రవర్తి కుటుంబ న్యాయస్థాన జిల్లా న్యాయమూర్తి మరియు మూడవ శ్రేణి న్యాయ మూర్తి, మహిళా మరియు ఐదవ జిల్లా న్యాయ మూర్తి ఎమ్. మీనాదేవి, ఎన్. పద్మావతి ,



కె. నాగమణి పోక్సో న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయమూర్తి ,సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,కె. విజయ కళ్యాణి, ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి బి. హెచ్. వి. లక్ష్మి కుమారి,,అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి టి. వి. రాజేష్ కుమార్ ,ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జిఎల్. దేవి రత్నకుమారి ,అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రమ్య ,మొబైల్ న్యాయమూర్తి పి. బుజ్జి, ఎక్సజ్ న్యాయమూర్తి ఎమ్. శ్రీనివాస రావు ,ప్రెసిడెంట్ బార్ అసోసియేషన్ ఏ. హరీష్, కోర్ట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, పోలీస్, ఇన్సూరెన్సు అధికారులు సీనియర్ జూనియర్ న్యాయ వాదులు పీ. ఏ. ఎన్. రాజు, పంపాన రవి కుమార్, పి. కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఉపాధ్యక్షులుగా అంబటి శ్రీనివాసరావు నియమకం

**అక్షర విజేత, దేవరపల్లి**

ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఉపాధ్యక్షులుగా శ్రీ సంఘమిత్ర విద్యాలయ, దూబచర్ల డైరెక్టర్ %ఽ% కరస్పాండెంట్ అంబటి శ్రీనివాసరావుని నామినేట్ చేసినట్లు స్టేట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ఇ .కోటేశ్వరరావు స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎస్. రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కౌట్ అనేది యువకులకు వారి శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభివృద్ధిలో తోడ్పడుతుందని వారు సమాజంలో నిర్మాణాత్మక పాత్రలు పోషించడం లో మరియు మనుగడ నైపుణ్యాలపై బలమైన దృష్టి పెట్టడం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యాలకు అనుగుణంగా నా వంతుగా సహకరిస్తానని తెలియజేశారు. లయన్స్ క్లబ్ దూబచర్ల అధ్యక్షులు కెల్లా వాసు, దూబచర్ల గ్రామ ప్రెసిడెంట్ తాడిగడప బాలయ్య, వైస్ ప్రెసిడెంట్ కాసాని బాలగంగాధర్ (బాటయ్య), సెక్రటరీ బి. రత్నం, పార్డ్ ఇండియా ఫౌండర్ బి. వి. స్వామి, కారుమంచి గణేష్, మహ్మద్ ఇలియాస్ షరీఫ్ మరియు సంఘమిత్ర స్టాఫ్ అభినందనలు తెలియజేశారు.



## పల్లంట్లలో ఘనంగా గణేష్ నిమజ్జనం

అక్షర విజేత, దేవరపల్లి

దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామంలో చెరువు వద్ద కొలువై ఉన్న శ్రీ వరసిద్ధి గణపతి ఆలయంలో గణపతి నవరాత్రులు మహోత్సవాలు తొమ్మిది రోజులు పాటు ఘనంగా నిర్వహించినారు ఈరోజు ఆలయ అర్చకులు మొక్కపాటి శేఖర్ శర్మ, సురేష్ శర్మ ఆధ్వర్యంలో పీటల మీద గద్దె కృష్ణ చైతన్య అరుణ దంపతులు మరియు ఏంట్రప్రగడ శ్రీ రామకృష్ణ దంపతులు లతో విశేష పూజలు నిర్వహించి , స్వామివారి కి ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంపై మరియు మేళ తాళాలతో బాణ సంచారంతో భారీగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు, ఎలమాటి భాస్కరరావు, నిర్వహణ కమిటీ సభ్యులు కూచిపూడి ప్రసన్న చౌదరి, వెలుగుల నాగు, మద్దిపాటి చరణ్, తదితరులు మరియు గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరైనారు. కమిటీ వారు తీర్థప్రసాదాలు అందించినారు.



## సేవా రత్న అవార్డు బహుకరణ... అశోక్ గౌడ్ మాజి ఉప సర్పంచ్....

**అక్షర విజేత మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లోని రెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ కు సేవా రత్న అవార్డు లభించింది ఇంటర్నేషనల్ హ్యూమన్ రైస్ ప్రొటెక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో రెడ్డిపల్లి అశోక్ గౌడ్ దక్కింది ఈ అవార్డును హైదరాబాదులో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైస్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ ప్రెసిడెంట్ ముజాయిద్ చేతుల మీదుగా



అశోక్ గౌడ్ కు అందజేశారు.అశోక్ గౌడ్ పలు సామాజిక సేవ చేస్తూ నిరుపేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ పేదలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి వారికి సేవలు చేసినందుకుగాను ఈ అవార్డు అశోక్ గౌడుకు లభించింది. ఈ సందర్భంగా సేవా రత్న అవార్డు గ్రహీత మాజీ ఉప సర్పంచ్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఈ సేవారాధన అవార్డు లభించడం ఎంతో ఆనందంగా ఉందనీ ఈ అవార్డు తనకెంతో మరింత బాధ్యతలు పెంచిందని మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలని ఉద్దేశం కలిగిందన్నారు. ఈ మేరకు ఈ అవార్డు రెడ్డిపల్లి గ్రామస్తులకు అంకితం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేగాక అవార్డు ఇచ్చినందుకు గాను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైస్ ప్రొటెక్షన్ కమిషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ప్రజావాణి రద్దు... జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మిలాద్ -ఉన్ నబీ పండుగ ప్రభుత్వ సెలవు దినం సందర్భంగా ప్రజావాణి ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ప్రజావాణి కి సంబంధించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజల సమస్యల కోసం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని సోమవారం మిలాద్ -ఉన్ నబీ పండుగ సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందనికాబట్టి నేడు కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించడం జరగదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

## గాంధీభవన్ కు తరలి వెళ్లిన జిల్లా నాయకులు... ఆంజనేయులు గౌడ్ జిల్లా పార్టీ ప్రెసిడెంట్



**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** నేడు జరగబోయే గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కమిటీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారణ కార్యక్రమానికి మెదక్ నర్సాపూర్ నియోజకవర్గ ల నుంచి భారీ ఎత్తున బయలుదేరిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి నీతో పాటు మెదక్ జిల్లాలోని ముఖ్య నేతలు హైదరాబాద్ కు తరలి వెళ్లారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయానికి గోవును బహుకరించిన సత్తిబాబు దంపతులు

**అక్షర విజేత, దేవరపల్లి**

దేవరపల్లి మండలం యర్నగూడెం శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి గ్రామానికి చెందిన రైతు కొటికలపూడి సత్తిబాబు కల్యాణి దంపతులు గోవును బహుకరించారు గోశాల ఏర్పాటుకు ఆవును దూడను అందించిన సత్తిబాబు దంపతులను ఆలయ ధర్మకర్త శ్రీకాకోళపు కాశీవిశ్వనాథం అభినందించారు



# రెండు యుద్ధాల మధ్య... శాంతి సందేశం దైవం పెట్టిన సంతకం

## - రచన: ఎం.విజయ భాస్కర్

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
తల్లి పాదాల చెంత స్వర్గం ఉంది. ఆ స్వర్గానికి ద్వారం తండ్రి. కన్నవారి సేవలోనే ముక్తి, మోక్షాలున్నాయి. శ్రమిజీవి చెమచుక్కలు ఆరకముందే వారి వేతనాలు ఇచ్చేయాలి. వారికి అండగా ఉండాలని ప్రభోదించి 1500 ఏళ్ళ క్రితమే కార్మిక పక్షాన నిలిచిన అభ్యుదయ వాది జగత్ప్రవక్త ముహమ్మద్ (సల్లాల్లాహి అల్కైహి వసల్లం).

ముహమ్మద్ అనే పేరు "సులుస్" లిపిలో ఇస్లామీయ లిపీ కళాకృతి లో వ్రాయబడిరది.ఖురాన్లో " ముహమ్మద్ " అని వ్రాయబడిరది. ముహమ్మద్ అనే పదానికి మూలం అరబ్బీ పదం "హమ్ద్" (హ మ్ ద్), అర్థం: "శ్లాఘన" లేదా "కీర్తించుట". ఈ పేరును, ముహమ్మద్, మొహమ్మద్, మహమ్మద్, , మహమ్మదు అరబ్బీలో సరి%యి%ట్నైన గ్రాంధిక పదము 'ముహమ్మద్'. వ్యావహారికంలో 'మొహమ్మద్' అని కూడా పలుకుతారు. అరబ్బీ, ఉర్దూ భాషేతరులూ, ఈ పేరును 'మహమ్మద్' అని పలకడం వ్యావహారికంగా సాధారణం. టర్కీ వాసులు ముహమ్మద్‌ను (మహ్మెట్ లేదా మహమెట్) అని, అహ్మద్ బోధించాడు. అతను అరబ్బులకు తెలిసిన ఇతర రెండూ ఏకేశ్వరోపాసక మతాలు.. జుడాయిజాన్ని (యూదమతము) కానీ క్రైస్తవ మతాన్నికానీ, తిరస్కరించలేదు. ఇబ్రాహీం ప్రవక్త అవలంబించిన ఈ మతాలు చివరి మెట్టైన ఇస్లాం మతాన్ని ప్రకటిస్తాయని చాటారు. తాత్కాలికంగా 622లో మక్కా నుండి వలస పోయి తన సహచరులతో కలసి యస్రిబ్ (ఇప్పుడు మదీనాఅని పిలవబడే)లో స్థిరపడ్డారు. ఇక్కడఆయనతొలి ముస్లిం సముదాయాన్ని స్థాపించి దానికి నాయకుడు అయ్యాడు. తరువాత ఖురేషులు (అరబ్బుజాతి తెగ) , మదీనాకు చెందిన విశ్వాసులకు మధ్య జరిగిన యుద్ధంలో మహమ్మద్ ,అతని అనుచరులు విజయం సాధించారు. ఈపోరాటంలో సంపాదించిన యుద్ధ ప్రావీణ్యాన్ని ఇతర అరేబియా పాగన్ తెగలను జయించడానికి ఉపయోగించారు. మహమ్మద్ (సల్లాల్లాహి అల్కైహి వసల్లం) పరదా నాటికి అరేబియా ద్వీప కల్పం సమైక్యంచేసి ఉత్తరాన సిరియా, పాలస్తీనా ప్రాంతాలలో ఇస్లాంను వ్యాపింపజేశాడు.

ముహమ్మద్ తర్వాత వచ్చిన ఖలీఫాల నేతృత్వంలో ఇస్లామీయ సామ్రాజ్యము పాలస్తీనా, సిరియా, ఇరాక్ (మెసపొటేమియా) ,ఇరాన్, ఈజిప్టు,ఉత్తర ఆఫ్రికా, స్పెయిన్‌లకు వ్యాపించింది. తరువాత జరిగిన దండ యాత్రలు, ముస్లింలు, ముస్లి మేతరుల మధ్యవర్తకసంబంధాలు,మత ప్రచారణా కార్యకలా పాలు మహమ్మద్ప్రవచించిన హితాన్ని భూమి నలుమూలలా వ్యాప్తి చెందడానికి ముహమ్మద్ జీవితాన్ని గురించి మనం ఉన్న వనరులలో ఖురాన్, సీరత్ జీవిత చరిత్రలు , హదీస్ సేకరణలు ముఖ్యమైనవి. ఖురాన్ ముహమ్మద్ జీవితచరిత్ర కానపట్టికీ ఇందులో కొంత సమాచారం ఈయన జీవితం గురించి తెలుపుతుంది. ఇప్పటి వరకు లభ్యమైన జీవిత చరిత్రల లోఇబ్నెఇస్‌హాఖ్ (మ. 768) రచించిన, ఇబ్నె హిషాం (మ.833 )చేకూర్చబడిన దైవప్రవక్త జీవితం, అల్-వఖీదీ (మ. 822) రచించిన ముహమ్మద్ జీవిత చరిత్ర అత్యంత పురాతనమైంది. ఇబ్నె ఇస్ హాఖ్ ముహమ్మద్ పరదా చెందిన 120నుండి 130 సంవత్స రాలతర్వాత జీవితచరిత్రనురచించాడు. కొంతమంది పండితులు (గోల్డ్ జిహర్, ష్కాట్,వాన్స్) బరో, కుక్,క్రోనే, రిప్పిన్, బెర్గ్ తదితరులు ఈమూలాలు, ముఖ్యంగా హదీసుల సేక రణల నిబద్ధతపై సందేహాలు లేవనెత్తారు. మౌఖిక సంప్రదాయాలు సేకరించే నాటికే ముస్లిం సమాజం అనేక పరస్పర విరుద్ధ తెగలు, సాంప్ర దాయ శాఖలుగా ముక్కలైందని ముహమ్మద్ , అతని అనుచరులు ఏమిచెప్పారు? ఏమి చేశారు అన్న విషయాలపై ప్రతి తెగకు శాఖకు తమదైన సొంత, కొన్నిసార్లు పరస్పర విరుద్ధమైన సంప్రదాయాలు ఉన్నాయని వీరి వాదన. ఈ సంప్రదాయాలు రానురాను పెరిగిపోయాయి. సాంప్రదాయ ముస్లిం పండితులు వారు ఉబుసుపోక కథలుగా భావించిన వాటిని ఏరివేయటానికి కఠోరకృషి చేశారు. సాంప్రదాయవాదులు ఈ ముస్లిం పండితుల కృషిపై ఆధారపడతున్నారు కానీ విమర్శకులు ఈ సమస్యను ఆధునిక పద్ధతులతో తిరిగి పరిష్కరించవలసిన అవసరం ఉందని భావిస్తున్నారు.

హదిత్ (హదీసుల) సేకరణలలో ముహమ్మద్ జీవితానికి సంబంధించి అనేక అప్రామాణికమైన సంప్రదాయాలు ముస్లిం , ముస్లిమేతర పండితులందరూ ఏకగ్రీవంగా అంగీకరిస్తారు. (ముస్లిం పండితగణము ఈ సంప్రదాయాలలో చాలా మటుకు ప్రామాణికం కావనీ, కేవలం కొన్ని హదీస్ సేకరణలు మాత్రమే అని సహీ లేదా నమ్మదగివని ఒప్పుకుంటారు. "ఖురాన్ మాత్రమే ముస్లింలు" అనే ఒక అల్పసంఖ్యాక వర్గం హదిత్ మొత్తం నమ్మదగినద కాదని భావిస్తారు. అయితే పై సారాంశపు విభాగంలో ఉన్న ముహమ్మద్ యొక్క చారిత్రక , జీవిత విశేషాలు మాత్రం సాధారణంగా అందరూ అంగీకరిస్తారు.

ముహమ్మద్ ..మక్కాలోని ఒక సంపన్నమైన ఇంట్లో జన్మించాడు. ఇతని జన్మ తారీఖు 20 ఏప్రిల్, 570, షియాల ప్రకారం 26 ఏప్రిల్, ఇతరత్రా 571 అని భావిస్తారు. సంప్రదాయాల ప్రకారం "ఏనుగు యొక్క సంవత్సరం" ఈ సంవత్సరమే జరిగింది. మహమ్మదు ప్రవక్త పుట్టక మునుపే తండ్రి అబ్దుల్లా కళ్ళు మూసాడు, తన తాతట్నైన అబ్దుల్ ముత్తలిబ్ (ఖురైష్ తెగల నాయకుడు), వద్ద పెరిగాడు. 6 సంవత్సరాల వయసులో తల్లి ఆమినా పరమపదిస్తుంది. 8 సంవత్సరాల వయస్సులో తాత అబ్దుల్ ముత్తలిబ్ మరణించాడు. తన పినతండ్రి, హాషిమ్‌కుటుంబ నాయకుడైన అబూ తాలిబ్ (మక్కాలో శక్తిమంతమైనవాడు) వద్ద పెరుగాడు. మక్కా అరేబియా లోనే ప్రముఖ వాణిజ్యకేంద్రం. కాబా గృహం ధార్మికపరంగాకూడా ప్రముఖక్షేత్రం. పుణ్యక్షేత్ర దర్శనాకాలంలో దూరప్రాంతాలనుండి ధర్మపారాయణులూ, వర్తకులూ తరచూ మక్కాను సందర్శిస్తూ వుండేవారు. అన్నిరంగాల్లోను మక్కా విరాజిల్లుతూ ఉండేది. యుక్త వయస్సులో ముహమ్మద్ తన పినతండ్రితో వాణిజ్య ప్రయాణాలెన్నో చేశాడు. 'షామ్' (సిరియా) వరకూ ప్రయాణాలు చేశాడు. అంతర్జాతీయ వ్యాపారాలు, ప్రయాణాలను బాగా ఔపోసన పట్టాడు.మధ్య కాలం ఖదీజా మక్కా నగరానికి చెందిన సంపన్నురాలు విధవ, 40 సంవత్సరాలవయస్సు, ఈమె దగ్గర వర్తకసామాగ్రి తీసుకొని చాలామంది వర్తకాలు చేసేవారు, మహమ్మదు ప్రవక్తకూడా ఈమె దగ్గర దుస్తులుతీసుకుని అమ్మే వాడు. మహమ్మదు ప్రవక్తవయస్సు 25 సంవత్సరాలు, మహమ్మదు ప్రవక్త గుణ గణాలు తెలుసుకొని ఖదీజా (ఖతీజా) పెళ్ళిప్రస్తావన 595 తీసుకురాగా ముహమ్మదు ప్రవక్త అందుకు అంగీకరించాడు. ముహమ్మదు ప్రవక్త, ఖదీజాల సంతానం ఐదుగురు, అందులో ఒక కుమారుడు నలుగురు కుమార్తెలు. వీరందరూ ముహమ్మదు ఇస్లాం గురించి ప్రకటనకు మునుపు పుట్టారు. కుమారుడు ఖాసిం తన రెండోయేటయే మరణించాడు. నలుగురు కుమార్తెలు జైనబ్, రుఖయా, ఉమ్-ఎ-కుల్సుమ్, ఫాతిమా. ఎక్కువ సమయం మక్కా పొలిమేరల్లో హిరా గుహ లో ముహమ్మద్ ప్రవక్త ధ్యానముద్రలో గడిపేవాడు. 610లో తన దైనందినచర్యలో భాగంగా హిరా గుహల్లో ధ్యానం చేస్తుండగా.. జిబ్రయీల్ దూత ప్రత్యక్షమై సందేశమిచ్చాడు "చదువుము అల్లాహ్ పేరున, మీప్రభువు , సృష్టికర్త అతడే. అల్లాహ్ మానవుణ్ణి గడ్డకట్టిన రక్తపు ముద్దనుండి సృష్టించాడు. చదువుము, మీ ప్రభువు పరమదయాళువు, కలంతో మానవుణ్ని (తెలియని) విద్యనునేర్పాడు." ఖురాన్ 96:1-6. జిబ్రయీల్ మొదటిసారి ప్రత్యక్ష మైనందున ముహమ్మదు ప్రవక్త కలవరపడ్డాడు, భార్య ఖదీజా ముహమ్మదు ప్రవక్తకు 'ఇవి అల్లాహ్ వాక్కులు,ఇది సత్యదృష్టి' అని చెప్పి తన సంపూర్ణవిశ్వాసాన్ని ప్రకటించింది. తన పినతండ్రి కుమారుడైన అలీ (10 సంవత్సరాల వయస్సు) , అబూబక్ర్ కూడా తమ సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించి ఇస్లాంను స్వీకరించారు. మొదటి అవతరణ తరువాత రెండోఅవతరణకు చాలాసమయం పట్టింది. ఈవిషయంమహమ్మద్‌ను కలవరపరచింది, చివరికి అద్-దుహా సూరా అవతరించింది, అప్పుడు మాత్రమే ముహమ్మదు ప్రవక్త మనస్సు కుదుటపడిరది. 613లో, ముహమ్మదు ప్రవక్త తన సందేశాన్ని ప్రజలవద్దకు చేర్చడం ప్రారంభించాడు. చాలామంది ఇతని సందేశం పట్టించుకోలేదు. కొద్దిమంది మాత్ర విశ్వాసాన్ని ప్రకటించి ముహమ్మద్ ప్రవక్త అనుచరులు అయ్యారు. ముహమ్మదు ప్రవక్త అనుయాయులు పెరిగేకొద్దీ, ప్రాంతీయ తెగలకు , నగర పరిపాలకులకు అదొక సింహస్వప్నం అయింది. వీరి సంపద అంతా కాబా గృహంలోనే వుంది, ఈ కాబా గృహం 'విగ్రహ స్థలి' , మక్కా ప్రజల ధార్మిక కేంద్రం. ముహమ్మదు ప్రవక్త ప్రవచించిన విధంగా విగ్రహాలను త్యజిస్తే, కాబా గృహప్రాశస్తం పోతుంది, తీర్థ యాత్రికులు ఉండరు, మక్కా వ్యాపార కేంద్ర ప్రాముఖ్యత తగ్గిపోతుంది, సంపద లేకుండా పోతుంది. ముహమ్మదు ప్రవక్త ప్రవచనం అయిన బహుదేవతా రాధనా , విగ్రహారాధనల నిషేధం వారి తెగలలోనే (ఖురేషులు) భయాందోళనలు తెచ్చిపెట్టింది, కారణం కాబా గృహానికి వారే పోషకులు,పాలకులు కూడా. ముహమ్మదు ప్రవక్త, అనుయాయులు వీరికోపానికి గురయ్యారు, కొందరు వారే సహాబీలు, సత్య వాక్కులు , విశ్వాసాలు త్యజించలేక, ఖురేషులు పెట్టే బాధలు భరించలేక అబిసీనియాకు వలస వెళ్ళారు. కాలనీలు ఏర్పాటు చేసుకొని జీవించారు. 619లో ముహమ్మదు ప్రవక్త భార్య ఖదీజా, పినతండ్రి అబూ తాలిబ్ మరణించారు. ముహమ్మదు ప్రవక్త తెగలే మహ మ్మద్ ప్రవక్తకు రక్షణ కల్పించడానికి వెను కడుగు వేశాయి. ముస్లింలు పస్తులతో బాధలకు తట్టుకుంటూ హృదయ విదారకంగా జీవించారు.ఈసమయం కాలం కఠోరంగా మారింది. 620లో మహమ్మదు ప్రవక్త తన ఇస్రా, మేరాజ్ ప్రయాణంగూర్చి ప్రకటించారు. ఈ ప్రకటన ఇంకాశత్రువులను తయారు చేసింది. హిజ్రత్ 622లో మక్కా నగరంలో ముస్లింల జీవనం కఠినంగా మారింది. అందుకోసం మహమ్మదు ప్రవక్త అను చరగణంతో వలసవెళ్ళడానికి నిశ్చయించారు. మక్కా నగరం వీడి, మదీనాకు వలస వెళ్ళారు. మదీనాను ఆ కాలంలో 'యస్రిబ్' గా పిలిచే వారు. వలస వెళ్ళిన తేదీతోనే ఇస్లామీయ కేలండర్ మొదటి సంవత్సరం ప్రారంభం అయింది. ఈ శకానికే హిజ్రీ శకం అంటారు. మహమ్మదు ప్రవక్త మదీనా నగరానికి వెళ్ళి అక్కడి తెగలైన 'బనూ ఆస్', 'బనూఖ జ్రజ్‌ల మధ్య వైషమ్యాలను తొలగించాడు. ముస్లింలమధ్య శాంతి సౌభ్రాతృత్వాలను పెంపొందించారు. ఈకాలంలోనే ప్రథమ ఖిబ్లా బైతుల్-ముఖ ద్దస్ , రెండవ ఖిబ్లా కాబా ఏర్పడిరది. మక్కాలోని ఖురే షులు, మదీనాలోని ముస్లింల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. మక్కా వాసులకు మదీనా వాసుల ఇస్లామీయ సరళి నచ్చలేదు. అందుకే బద్ర్‌యుద్ధం, ఉహద్ యుద్ధం, ఖందఖ్ యుద్ధం, హునైన్ యుద్ధాలు జరిగాయి. అయినా శాంతి స్థాపన కోసం యుద్ధాలు జరిగాయి.కొద్ది ఫలితాలు మక్కావాసులు పొందగా సంపూర్ణ విజయాలు మదీనావాసుల వశమయ్యాయి. మహమ్మద్ పరిపాలనా స్థిరత్వం బద్ర్ యుద్ధంలో లభించిన విజయం నిజంగానే ఆశ్చర్యకరరమైంది. కొద్దిపాటి ముస్లింలు పెద్ద సైన్యాన్ని ఎదుర్కోవడం, జరిగింది.దీని పర్యంతం యూదులతో జరిగిన ఒప్పందం యూదులు నిలుపుకోలేదు, యూదతెగ పైన బనూ ఖైనుఖాను బహిష్కరించారు. దాదాపు మదీనా అంతటా ప్రజలు ఇస్లాం స్వీకరించారు. వీటన్నిటి కంటే మహమ్మదు ప్రవక్తను, తమ ప్రాణాలకంటే మిన్నగా చూసుకొనే అనుయాయులు, మహమ్మదు ప్రవక్త ప్రకటించిన సత్యవచనాల బలం, అల్లాహ్ కారుణ్యం వల్ల ఈ స్థిరత్వం ఏర్పడిరదని ముస్లింలు భావిస్తారు ముహమ్మద్ ప్రవక్త ఎవరిపైనా దండయాత్రలు చేయలేదు. ముహమ్మద్ ప్రవక్త మదీనాలో నివసిస్తున్నపుడు, మక్కా నగరానికి చెందిన కురైషీయులు మదీనాలో నివసిస్తున్న ముహమ్మద్ , వారి అనుచరగణానికి, ఇస్లాంలో చేరినవారిపై యుద్ధం ప్రకటించి మదీనాపై దండయాత్ర చేశారు. ముహమ్మద్ ప్రవక్త తన అనుచర గణాలతో కురైషీయులను ఎదుర్కొన్నారు తప్ప దండయాత్రలు చేయలేదు. 625లో మక్కా నాయకుడు అబూ సుఫియాన్ 3,000 మందీమార్బలంతో మదీనా వైపు దండ యాత్రకు సాగాడు.మార్చి 23న ఉహద్ యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో మక్కా వాసులకు విజయం, మదీనా వాసులకు అపజయం కలిగినది. కాని అబూసు ఫియాన్ కు తీరని నష్టం జరిగింది. పెక్కుమంది మరణించారు. మక్కా నుండి మదీనాకు తరలివచ్చి విజయం సాధించికూడా వట్టి చేతులతో మక్కా తిరుగు ప్రయాణమయ్యాడు. ఏప్రిల్ 627లో అబూసుఫియాన్‌ఇంకోసారి మదీనాపై దండయాత్ర చేశాడు. మదీనాలో అబూసు ఫియాన్ సానుభూతిపరులు (యూదులు) బనూ ఖురైజా తెగ, మహమ్మదు ప్రవక్తతో ఒడంబడిక చేసుకొనికూడా కట్టుబడక, అబూసుఫియాన్ తో కుమ్మక్కై, మదీనాలోని ముస్లింలకు వెన్నుపోటు పొడవడానికి సిద్ధమయ్యింది. ఈ విషయం తెలుసుకొన్న మహమ్మదు ప్రవక్త , ముస్లింలు ముందు జాగ్రత్త చర్యగా మదీనా నగరం చుట్టూ కందకం "ఖందఖ్"ను తవ్వారు. అందుకే ఈ యుద్ధానికి ఖందఖ్ యుద్ధం అని అంటారు. అబూసుఫియాన్ సేనను సునాయాసంగా తిప్పికొట్టారు. ఈ యుద్ధం తరువాత, బనూఖురైజా తెగవారు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. వీరిలో ముసలివాళ్ళు, స్త్రీలకు, పిల్లలకు క్షమాభిక్షప్రసాదించి, సేవకులుగానుంచారు. వెన్నుపోటుదార్లందరికీ సాద్ ఇబ్న్ ముఆద్ ఆదేశాన మృత్యుదండన విధించబడిరది. ఖందఖ్ యుద్ధం తరువాత ముస్లింల శక్తి బలీయనం అయిది. ధార్మిక పరంగా ప్రజలంతా తండోపతండాలుగా ఇస్లాంను స్వీకరించారు. సైన్యం బలీయమైంది. ప్రాంతాలపై పట్టుఏర్పడిరది. ప్రముఖంగా వివిధ తెగలమధ్య వైషమ్యాలు తొలగాయి, సౌభ్రాతృం వెల్లివిరిసింది. మక్కా వశం 628లో ముస్లింల పరిస్థితి కుదుటబడిరది, మహమ్మదు ప్రవక్త మక్కా నగరానికి తిరిగి వెళ్ళడానికి నిశ్చయించారు,

ఈసారి తీర్థయాత్రికులుగా ముస్లింలందరూ మక్కా వెళ్ళాలని నిర్ణయించారు. మార్చినెలలో మక్కానగరానికి బయలు దేరారు. తీర్థయాత్రికుల సమూహం 1,600 సంఖ్యగలది. మక్కా వాసులు ఈ తీర్థయాత్రికులకు మక్కానగరంలో ప్రవేశం నిషిద్ధపరచి, మక్కానగర పొలిమేరల్లోనే ఓ ఒడంబడిక చేసుకొన్నారు. దీనిని హుదైబియా సంధి అంటారు. తీర్థయాత్ర మరుసటి సంవత్సరానికి వాయిదా పడిరది.ఈ ఒడంబడిక రెండు సంవత్సరాలు మాత్రం నిలువగలిగినది, 630లో ఒప్పందం నీరుగారింది. మహమ్మదు ప్రవక్త 10,000 మంది ముస్లింలను తీసుకొని మక్కా వైపు ప్రయాణమయ్యారు.మక్కావాసులు ఈ భారీసమూహాలను,మందీ మార్బలాన్ని, ముస్లింల , ఇతర తెగల మధ్య సౌభ్రాతృత్వాలను చూసి, అచేతనంగా వుండి పోయారు.ఎలాంటి నిలువరింపులేకుండానే ముస్లింలు మక్కాలో ప్రవేశించారు. మక్కావాసులుముస్లింలను చూసిభయపడ్డారు, వారు మక్కా నగరాన్ని కొల్లగొడతారనీ, మక్కా వాసులను చీల్చి చెండాతురాని, పగ తీర్చుకొంటారని భావించారు. కానీ అంతా దీనికిభిన్నంగా జరిగింది. మక్కా వాసులందరూ క్షమింపబడ్డారు, ఒక్క రక్తపు చుక్కా పారలేదు అంతటా శాంతి వెల్లి విరిసింది. ఇస్లాం అనగా శాంతి అనేబోధనేగాక ఆచరణా జరిగింది. మక్కా వాసులు విశాలతత్వాన్నీ, శాంతినీ చూసి ఆనంద పడ్డారు. బహు విగ్రహారాధనా, సాంఘిక దురాచారాలలో తామెంత కోల్పోయిందో గ్రహించారు.









## భారీ వర్షాలకు ముంపు బారిన పడ్డ గ్రామాలలో బాధితులకు నిత్యవసర కిట్లు పంపిణీ.....

**అక్షర విజేత కోటనందూరు.**
.భారీ వర్షాలకు ముంపు బారిన పడ్డ తొండంగి మండలంలో సహాయక కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తున్న సీనియర్ నేత యనమల రాజేష్ ఆదిశగా కార్యక్రమాలు ముమ్మరం చేశారు .పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలకు అనుగుణంగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వపరంగా అన్ని సహాయక కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలు చేస్తున్న రాజేష్ ఆధ్వర్యంలో కూటమి నేతలు బాధితులకు బాసటగా నిలిచారు.ఇందులో భాగంగా తహశీల్దార్ మురార్జీ,స్థానిక నాయకులతో కలిసి కోదాడ,శృంగవృక్షం, పెరుమాళ్ పురం పంచాయితీల్లో బాధితులకు నిత్యావసరాల కిట్లను పంపిణీ చేసిన యనమల రాజేష్ వరద బాధితులను అన్నివిధాలా ఆదుకుంటామని చెప్పారు.దెబ్బతిన్న ఇళ్ల స్థానే కొత్త ఇళ్ళను మంజూరు చేయిస్తామన్నారు.మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో కొయ్యా కేశవ్,బూర్తి కృష్ణ,బూర్తి సింహాచలం, దూలం అప్పారావు,బంటుపల్లి అన్వేష్ ,యాదాల



రాజబాబు,యాదాల రామకృష్ణ,కాలిబోయిన చంద్రరావు,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై ఉక్కు పాదం...
# జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి...

**అక్షర విజేత మెదడు జిల్లా ప్రతినిధి:**ఽమెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ చుట్టు పక్కల ఉన్న భూములకు భారీగా డిమాండ్ ఏర్పడింది. శివారులో భూమి కొనుగోలు చేయాలని చాలా మంది ఆసక్తి చూపిస్తున్నారని ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే సామాన్యుల అమాయకత్వమే వ్యాపారస్తుల ఆదాయవనరుగా మారుతోందని ఎవరైనా ఇంటి స్థలం కానీ వ్యవసాయ స్థలం కొనుక్కోవాలనుకునే ప్రజలు తగు జాగ్రత్తలు స్థలానికి సంబందించిన సరియైన ధృవ పత్రాలు ఉన్నాయా లేవా అని సారి చూసుకోవాలని అట్టి స్థలం సరియైనదేనా లేక రియల్ ఎస్టేట్ చేసే మోసగాళ్ల పనా అని ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని డబ్బులు ఎవరికి ఊరికే రావని తాము ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బులను తమ పిల్లల భవిష్యత్తు కోసం స్థిరాస్తుల పై పెట్టుబడిగా పెడతారని అలాంటి వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు రియల్ ఎస్టేట్ పేరిట మోసాలకు పాల్పడుతున్నారని పేద మధ్యతరగతి వర్గాలు కొనుగోలు చేసి ఇబ్బందుల పాలు అవుతున్నారని ఆర్థికంగా నష్టపోతున్నారని ప్రజలను మోసం చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మా దృష్టికి వచ్చాయన్నారు.వాటిని అరికట్టేందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం అని ఆదేవిదంగా రియల్ ఎస్టేట్ ఆగడాల వలన ఎంతోమంది బాధితులు అయిన కేసుల్లో భరోసా కల్పించడానికి పెద్ద శంకరంపేట పోలీసులు రియల్ ఎస్టేట్ మాఫియా నిందితులను అరెస్ట్ చేసి మెదక్ జిల్లా కోర్టు ముందు హాజరుపరచడం జరిగినదని హైదరాబాదు నుండి పెద్ద శంకరంపేట మండల



పరిధిలో భూములు కొనడానికని వచ్చిన వాళ్లను ఇక్కడి రియల్ ఎస్టేట్ వ్యాపారులు మధ్యవర్తులుగా ఉండి రోడ్డు సైడు మెయిన్ బిట్ అమ్మడానికి ఉందని ఫేస్బుక్లో ఫోటోతో ఫోన్ నెంబర్ తో పోస్ట్ చేసి వాటిని చూసి నిజమని నమ్మిన వారు సంప్రదించగా వారికి మెయిన్ రోడ్డు బిట్టు చూయించి ఎక్కువ డబ్బులు తీసుకొని మోసం చేసి రోడ్డు నుంచి దూరంగా ఉన్న వ్యవసాయానికి పనికి రాని నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లోని భూమిని రిజిస్ట్రేషన్ చేసి మోసం చేస్తున్నారనీ ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఉదయకుమార్ రెడ్డి తెలియజేశారు.

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించనున్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి...
# జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**అక్షర విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:**
మెదక్ జిల్లా కలెక్టర్ సమీకృత కలెక్టర్ మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల కె. కేశవరావు ప్రభుత్వ సలహాదారు పర్యటన రద్దు అయేనట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సెప్టెంబర్ 17 మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథి ప్రభుత్వ సలహాదారు డాక్టర్.కే .కేశవరావు పతాక ఆవిష్కరణ గలదని గతంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక ప్రకటన ద్వారా తెలపడం జరిగిందని వివరించారు.అనివార్య కారణాలవల్ల కే కేశవరావు పర్యటన రద్దు అయిందని ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పతాక ఆవిష్కరణకు



ముఖ్యఅతిథిగా హాజరవుతారని,అనంతరం ముఖ్యఅతి సందేశం, ఉంటుందన్నారు.

## భీమవరం హౌసింగ్ బోర్డ్ లో మన్యం ధీరుడు సినిమా ప్రీ రిలీజ్ఈవెంట్ వేడుక ...
## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే అంజి బాబు...

**అక్షరవిజేత,భీమవరం:**
మన్యం ధీరుడు ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్మాత ఆర్ వివి సత్యనారాయణ, నరేష్ డెక్కల దర్శకత్వం వహించిన "మన్యం ధీరుడు" చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ను భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ కళ్యాణ మండపం లో నిర్వహిం చారు.ఈవెంట్లో భాగంగా శనివారం భీమవరం స్థానిక శాసనసభ్యులు పులపర్తి. రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ తెలుగు వారు గర్వించదగ్గ వ్యక్తి అల్లూరి సీతారామరాజు , అటువంటి మహానీయుల చరిత్ర తెలుసుకుని సినిమా చేయడం అంటే ఎంతో కష్టతరమని, ఆనాటి మహనీయుల చరిత్ర ఘట్టాలను సినిమా రూపంలో చిత్రీకరించడం అభినంద నీయమని విప్లవకారులు యదార్థ కథ మన్యం ధీరుడు ఈ చిత్రం గొప్ప విజయం సాధించాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నని ఎమ్మెల్యే అంజి బాబు అన్నారు.హీరో, నిర్మాత ఆర్ వివి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ఈనెల 20న విడుదల చేస్తున్నామని, ఒక సాంగ్ ను హిమాలయాల్లో చిత్రీకరిం చామని, ఎటువంటి డుబ్స్ లేకుండా సిన్స్ చిత్రీకరిం చామని, అల్లూరి సీతారామ రాజు అంటే ఒక శక్తి అని, అటువంటి వ్యక్తి క్యారెక్టర్ చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. దర్శకులు నరేష్ డెక్కల మాట్లాడుతూ తెలుగు వారు గర్వించదగ్గ చిత్రం మన్యం ధీరుడు అన్నారు. అనంతరం ట్రైలర్ ని లంచ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, కంతేటి వెంకట రాజు పొత్తూరి బాపిరాజు, వేంద్ర వెంకట స్వామి. బండి శక్తిశ్వర సాంబమూర్తి, సరిపిడకల రామారావు, జనపాటి మధుసుధన్ రావు, కుక్కల బాల తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి కుటుంబ సభ్యులను పరామర్శించిన టిడిపి నేత అల్లూరి విక్రమాదిత్య
# ఎన్డీఏ కూటమి నాయకులు

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటంబ సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు మానేపల్లి నాగేంద్ర ప్రకాష్ మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పారిశ్రామికవేత్త. తెలుగుదేశం సీనియర్ నాయకులు అల్లూరి విక్రమాదిత్య వారి కుటంబసభ్యులు మానేపల్లి గోవింద రాజు , గురు ప్రసాద్ , రామ మోహనరావు , వెంకటేశ్వరావు వారి కుటంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు

వారిలో తాళ్లపూడి మండల ఎన్డీఏ కూటమి నాయకులు పెద్దవం గ్రామం టీడీపీ సీనియర్ నాయకులు బోడపాటి కాశీ,మద్దుకూరి గంగాధర్ ,దండమూడి గాంధీ ,తీగిరిపల్లి కనకారత్నం పెద్దవం జనసేన అధ్యక్షులు నామన బురయ్య , ఉప్పల సత్యనారాయణ చందు,ప్రవీణ్,వేణు మండల నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్ఇంజరపు అబ్బూ ,పేరూరు రమణ,సువ్వాడా రమణ,అనపర్తి ప్రసాద్ అన్నామరెడ్డి రమణ,నామ నరేంద్ర,చెన్నా సత్యనారాయణ,రమేష్, శేఖర్,కలిశెట్టి నాయుడు,వల్లెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.







## కోటనందూరులో ఇసుక అక్రమ రవాణా దారులపై ఉక్కు పాదం మోపుతున్న...
# ఎస్సై రామకృష్ణ

కాకినాడ జిల్లా, కోటనందూరు మండలం కోటనందూరులో ఇసుక అక్రమ రవాణాదారులపై ఎస్సై టి రామకృష్ణ ఉక్కు పాదం మోపుతున్నారు. కోటనందూరులో అనుమతులు లేకుండా తాండవ నది నుండి ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ మరియు ట్రక్కును అదుపులోనికి తీసుకొని సీజ్ చేసి డ్రైవర్ ని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇకపై కోటనందూరు మండల పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ టి రామకృష్ణ హెచ్చరించారు.



# అంగరంగ వైభవంగా చింతల వీధి..
# ఎగవ హరిజనవాడ వినాయక నిమర్జనం




**రామసముద్రం.సెప్టెంబర్ 15 అక్షర విజేత.**
రామసముద్రం మండల కేంద్రంలో తొమ్మిదవ రోజు ఆదివారం కొనసాగిన వినాయక నిమర్జనాలు చింతల వీధి మరియు ఎగువ హరిజనవాడ వినాయక నిమర్జనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయక చవితి సందర్భంగా గత తొమ్మిది రోజుల నుండి పూజలు అందుకున్న గణనాథలు నిమజ్జన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం యువకులు పెద్ద ఎత్తున రంగులు చెందుకుంటూ డీజే పాటల నృత్యాలకు చేస్తూ ఆడుతూ పాడుతూ స్వామివారి ఊరేగింపులు నిర్వహించారు. తొలుత చింతల వీధి విగ్రహం చెక్ పోస్ట్ కుడలి మీదుగా గౌను వారి వీధి మరియు బస్టాండ్ మీదుగా సంత వరకు రెండు వీధిలో వినాయక విగ్రహాలు ఊరేగింపుగా తీసుకెళ్లారు.ఎగవ హరిజనవాడ విగ్రహం భారీ హైట్ ఉండడంతో ఊరేగింపు ఇబ్బందికరంగా మారింది.ఆ విగ్రహం చూసేందుకు చుట్టుపక్క గ్రామ ప్రజలు తండోపతండాలుగా తరలి చెక్ పోస్ట్ కి వచ్చారు. ఆ విగ్రహమును చూసి మన ఊర్లో కూడా ఇంత హైట్ విగ్రహం ఉందని ఆనందం వ్యక్తం చేశారు. మీ ఊరేగింపులో ఎలాంటి ఆవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కలిసి గట్టి బందోబస్తు నిర్వహించారు. సిఐ రమేష్ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఊరేగింపు సమయంలో డీజే ల విషయంలో భక్తి పాటలు తప్ప సినిమా పాటలు వేయరాదని తెలిపారు.భక్తి భావంతో ప్రశాంతంగా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించుకోవాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చేత చక్యంగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో చింతల వీధి యువకులు,ఎగువ హరిజనవాడ యువకులు తదితరులు పాల్గొన్నారు.




# తాళ్లపూడి మండలం
# అన్నదేవరపేటలో భారీ దొంగతనం

**సంఘటన స్థలానికి చేరుకున్న**
**తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ**
**సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం**





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో భారీ దొంగతనం చోటుచేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం ఒకటవ తారీఖున తన కుమార్తె వివాహ నిమిత్తం విజయవాడ వెళ్లిన మాజీ ఉపాధ్యాయులు అయిన కప్పగంతుల శ్రీరామచంద్రమూర్తి.ఆదివారం మధ్యాహ్నం ఇంటికి చేరుకునేసరికి ఇంటిని గుల్ల చేసిన దొంగలు.తక్షణం తాళ్లపూడి ఎస్సై రామకృష్ణకు సమాచారం అందించిన ఉపాధ్యాయులు శ్రీరామచంద్రమూర్తి.సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్న తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ.క్లూస్ టీమ్ ఆధ్వర్యంలో అణువణువు క్షుణ్ణంగా పరిశీలిస్తున్న ఎస్ఐ రామకృష్ణ.వెండి ఆభరణాలు నగదు వున్నట్టు సమాచారం. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# ఉచిత వైద్య శిబిరంలో మానవతా సభ్యులు సహకారం అందించాలి
## దేవరపల్లి మండల మానవత కమిటీ

**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండలకమిటీ సభ్యులకు సోమవారం, మంగళవారం16, 17 తేదీల్లో ఎర్నగూడెం ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరుగుచున్న మెగా వైద్య శిబిరం నిర్వహణకు మన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు .మండల కమిటీ సభ్యులు మరియు ఇతర సభ్యులు వచ్చి సహకారం అందించాల్సిందిగా కోరుచున్నాము. వైద్య శిబిరం ఉదయం 9 గంటలకు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్ రాజుచే ప్రారంభించబడుతుంది. సాయంకాలం ఏడు గంటలకు పారిశ్రామికవేత్త పెనుమత్స సుబ్బరాజు కి మండల కమిటీ తరపున జన్మదిన శుభాకాంక్షలు ఎర్నగూడెం బస్టాండ్ వద్ద జరిగే కార్యక్రమంలో తెలియజేయాలని. మానవతా సభ్యులందరూ కార్యక్రమాలకు సకాలంలో హాజరు కావలసిందిగా దేవరపల్లి మండల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కమిటీ కోరారు.



# క్రికెట్ స్టేడియం అభివృద్ధి చేస్తాం
## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**అక్షర విజేత తాడేపల్లిగూడెం:**
తాడేపల్లిగూడెం నిట్ కళాశాల సమీపంలో సుమారు 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నట్లు తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. శనివారం నిట్ కళాశాలను ఆనుకొని ఉన్న స్థలాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ నాగరాణి పరిశీలించారు. భూమికి సంబంధించిన వివరాలను తహశీల్దార్ సునీల్ కుమార్ ని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాతల సహకారంతో స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.



# విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేఏసీ మాల సంఘాల కమిటీ సమావేశం...

**-ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ ల వర్గీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరటానికి, భవిష్యత్ కార్యచరణ...**
**- మాల నాయకులకు, మేధావులకు ఆహ్వానం...**
**ఎస్సీ ఎస్టీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు పునఃపరి శీలించాలి**

**అక్షరవిజేత,భీమవరం:**
ఈరోజు విజయవాడలో గౌరవ అధ్యక్షులు తుమ్మల. ఫ్రాన్సిస్ ఆధ్వర్యం లో మాల సంఘాల జే.ఏ.సీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ సమావేశంలో ఐదుగురు గౌరవ సలహాదారు లను పదిమంది రాష్ట్ర కన్వీన ర్లను నియమించడం జరిగింది.అనంతరం 26 జిల్లాల జేఏసీ మాలల అధ్యక్షులు ఒక్క మాట పై నిలబడి భీమవరం చెందిన కోనా జోసఫ్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలల కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది. మరియు భీమవరం చెందిన ఈది.రవి నీ జిల్లా కన్వీనర్ గా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలల కన్వీనర్ కోనా.జోసఫ్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును రద్దు చేసే వరకు నిరంతరం పోరాడు తానని ఎస్సి ఎస్టి 59 కులాల కు నాయ్యం చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.







## అరుదైన రికార్డును సొంతం చేసుకున్న భీమవరం ఆడపడుచు డాక్టర్ ఎం రేఖ...

# కిడ్నీ మార్చకుండానే మెరుగైన వైద్యం ..

**అక్షరవిజేత,భీమవరం:**
కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ మార్పిడి చేయకుండానే వైద్యం చేసి ఆవ్యాధి నుంచి రక్షించవచ్చునని వైద్య చరిత్రను తిరగరాసిన డాక్టర్ ఏ. రేఖ భీమవరం ఆడపడుచు ఈమె సాధించిన ఘనత భీమవరం వాసులకే గర్వకారణం.కిడ్నీ మార్పు అవసరం లేకుండా వైద్యంతో కిడ్నీ వ్యాధిని నయం చేశారు డాక్టర్ రేఖ ఈవైద్యంపై ఆమె రూపొందించిన ఆసిద్ధాంతాన్ని ప్రపం చంలో ప్రసిద్ధి చెందిన "ఫ్రాంటియర్స్ ఇన్ నోఫోలజీ బుక్" లో భారతదేశం తరపున మొట్టమొదటి సారిగా ప్రచురించి కీర్తి పొందిన డాక్టర్ ప్రముఖ నగల వ్యాపారి కార్మూరి జ్యూ యలర్స్ అధినేత కార్మూరి పెరుమాళ్ళ గుప్తా కుమార్తె డా.వి. రేఖ ఎ.ఐ.జి– హైదరాబాద్).ఈ మనత సాధించిన పి. రేఖను భీమవరం మార్నింగ్ క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు, కో–కన్వీనర్ ఓలేటి శ్రీనివాస్, విఆర్వో భట్టిప్రోలు శ్రీనివాస రావు శనివారం ఇక్కడ ప్రముఖంగా కొనియాదారు. ఘనంగా సత్కరించారు. ఇటువంటి అరుదైన రికార్డును సాధించిన డాక్టర్ రేఖను చూసి భీమవరం ప్రజలు ఎంతో గర్వపడతారని వారు కొనియాడారు. అనంతరం సత్కార గ్రహీత డాక్టర్ రేఖ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న వ్యక్తి ఎన్నో ఆసుపత్రులు తిరిగి మావద్దకు వచ్చారని, అతనికి తాము చేసిన వైద్యం భారతదేశంలోనే రెండవకేసు అన్నారు. కిడ్నీ మార్పు చేయకుండా వైద్యం చేసి పూర్తిగా వ్యాధిని నయం దేశామన్నారు. ఇటువంటి కేసులు చాలా అరుదుగా వస్తాయని ఆమె తెలిపారు.



ఇలా చేసి అద్భుతం సాదించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కారుమూరి ఉదయ్ మాధవ్, కార్మూరి సత్యనారాయణ మూర్తి, కార్మూర్ పెరుమాళ్ళ గుప్తా, కార్మ్యూరి బదరీనాద్, కార్నూరి కిరణ్, జూలూరి రాజా, కురిశేటి నాని, కోట్ల నాని, కొత్త శ్రీనివాస్, మానేపల్లి వెంకన్న బాబు, బాయ్స్ శ్రీనివాస్, కంచర్ల భాస్కర రావు గుప్తా, కనగర్ల కిషోర్, రవి చిన్నారావు, సంకాబాబు, వులవర్తి రామకృష్ణగాడె నాగేశ్వరరావు, బొండాద. బంగార్రాజు మరియు కాఫీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## భారత రత్న ఎమ్మెస్ సుబ్బులక్ష్మి జయంతి సందర్బంగా నివాళులతో

**అక్షరవిజేత,రాజస్థాన్**
అది 1945 వ సంవత్సరం .అపర సరస్వతీ అవతారం ఎమ్మెస్ సుబ్బులక్ష్మి గారు రాజపుత్ర మహారాణి మీరా పాత్రలో లీనమై రాజస్థాన్ వీధుల్లో నటిస్తూ మీరా భజన్స్ పాడుతూ ఉంటే మా మీరా తిరిగి వచ్చింది అంటూ జనులు వేలాదిగా గుంపులు కూడేవారట . ఆనాడు మీరా ఎంత అందంగా ఉండేదో తెలియదు, ఎంత భక్తి శ్రద్ధలతో పాడారో మనకు తెలియదు గానీ ఎమ్మెస్ మాత్రం మీరాబాయి తిరిగి వచ్చినట్టు ఆ పాత్రలో జీవించారు. మహాత్మా గాంధీ ఆమె తమిళ మీరా తీసారని విని దానిని హిందీలో కూడా తీయమని అడిగారట. గాంధీ గారి కోరిక మేరకు మళ్ళీ ఆ చిత్రాన్ని 1947 లో తీశారు. గాంధీ గారు మరణించడం వల్ల అయన ఆ చిత్రం చూడలేక పోయారు . ఇప్పటికీ ఆ చిత్రం మనలను ఆనాడు రాజపుత్ర సామ్రాజ్యములో తీసుకు వెళ్లి భక్తి సంద్రములో విహారం చేయిస్తుంది. మీరా 1947 చిత్రం తరువాత ఎమ్మెస్ సుబ్బులక్ష్మి గారు సినిమాల్లో నటించడం మానివేశారు. పూర్తిగా శాస్త్రీయ సంగీత కచేరీలు చేయడానికే మొగ్గు చూపారు. ఆమె ఆలాపనతో జనులే కాదు దేవతలూ నిదుర లేస్తారు. ఆమె తవ సుప్రభాతమనగానే జగన్నాయకుడు భక్తుల బ్రోచే వేళాయెనంటూ పరుగెత్తుకు వస్తాడు.



# భీమవరంలో జాతీయ లోక్ అదాలత్..

**అక్షరవిజేత,భీమవరం:**
రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు భీమవరం మండల న్యాయ సేవా ను సంస్థ ఆధ్వర్యంలో భీమవరంలోని మ అన్ని కోర్టుల ప్రాంగణంలో మ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారుల సౌకర్యార్థం 4 బెంచ్ లు ఏర్పాటు చేశారు. 3వ తె అదనపు జిల్లా కోర్టు కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన కా బెంచ్ కు న్యాయమూర్తిగా పోక్సో వ కోర్టు స్పెషల్ న్యాయమూర్తి ఎం.ఏ. గ "సోమశేఖర్, సభ్యునిగా సిహెచ్. ఆ ఝాన్సీ లక్ష్మి పాల్గొన్నారు. సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు కేసులు, బ్యాంకు, బిఎస్ ఎన్ ఎల్ ప్రీ వి లిటిగేషన్ కేసుల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తి గా సివిల్ జడ్జి (సీనియర్ శా డివిజన్) బి. అప్పల స్వామి, న్యాయవాది సభ్యునిగా కె. సత్యాదేవి పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కొ (జూనియర్ డివిజన్) కేసులు, 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కేసుల పరిష్కారం నిమిత్తం (నె ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జి. సురేష్ బాబు, న్యాయవాది సభ్యునిగా వి.వి. సుబ్బారావు, 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కేసుల పరిష్కారం రా నిమిత్తం ఏర్పాటు చేసిన బెంచ్ కు న్యాయమూర్తిగా 2వ అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ వ డి. ధనరాజు, న్యాయవాది సభ్యునిగా యు.బి. వెంకన్న వ్యవహరించారు. మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసుల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసులను రాజీ చేసారు. ఈ రోజు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో వ 14 సివిల్ కేసులు, 4 మోటార్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కేసులు, 110 క్రిమినల్ కేసులు, 25 బ్యాంకు, బిఎస్ ఎన్ ఎల్ ప్రీ లిటిగేషన్ కేసులు 153 కేసులు రాజీ అయినాయి. రాజీ





విలువ సుమారు ఒక కోటి ఎనభై లక్షల రూపాయలు. ఆకివీడు కు సంబంధించిన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు కు చెందిన ఒక చీటింగ్ కేసు లో రాజీ చేసి ముద్దాయిల నుండి ఫిర్యాదు కు రూ. 1,56,000 ఇప్పించారు.

## అరట్లకోట ఎఎంబి చర్చి పాస్టర్ సుధాకర్ రాజుకు ఘనంగా వీడ్కోలు సత్కారం

**అక్షరవిజేత,పాయకరావుపేట.** పాయకరావుపేట మండలం, అరట్లకోట గ్రామంలో గల అప్పారావు మెమోరియల్ బాప్టిస్ట్ చర్చి (ఎఎంబి) పాస్టర్ కటికతల సుధాకర్ రాజు, విమల విక్టోరియా దంపతులను ఆదివారం సంఘ వ్యవస్థాపకులు రాయి రమేష్ బాబు కుటుంబ సభ్యులు, సంఘ కార్యవర్గం, సంఘ విశ్వాసులు ఘనంగా సత్కరించారు. అరట్లకోట ఎఎంబి చర్చిలో సుమారు 13 సంవత్సరాలు సంఘ కాపరిగా పనిచేసిన సుధాకర్ రాజు ఇటీవల స్వచ్ఛందంగా సంఘ కాపరి విధుల నుంచి విరమణ తీసుకున్నారు. దీంతో ఆదివారం చర్చిలో జరిగిన కార్యక్రమంలో సంఘంమంతా పాస్టర్ సుధాకర్ రాజు దంపతులకు పూలమాలలు, బొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సంధర్భంగా పలువురు సంఘ పెద్దలు మాట్లాడుతూ.... సంఘంలో పాస్టర్ సుధాకర్ రాజు దంపతులు చేసిన సేవలను గుర్తు చేశారు. సంఘ అభివృద్ధి కోసం పాస్టర్ సుధాకర్ రాజు చిత్తశుద్ధితో పనిచేశారని కొనియాడారు. అనంతరం పాస్టర్ సుధాకర్ రాజు సంఘాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.... తాను 2012 వ సంవత్సరంలో అరట్లకోట ఎఎంబి చర్చి సంఘ కాపరిగా బాధ్యతలు చేపట్టానని, సుమారు 13 సంవత్సరాలు సంఘ కాపరిగా పనిచేయడం తనకు ఎంతగానో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. సుదీర్ఘ కాలం పాటు అరట్లకోట ఎఎంబి చర్చిలో పనిచేసిన తనకు అన్ని విధాలా సహకరించి, అండగా నిలిచిన సంఘ వ్యవస్థాపకులు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులకు, సంఘ విశ్వాసులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం కొత్తగా సంఘ కాపరిగా బాధ్యతలు చేపట్టిన పాస్టర్ గెద్దం జయనాధ్ కుమార్ కు సంఘమంతా సహకరిస్తూ సంఘ అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ వ్యవస్థాపకులు రాయి రమేష్ బాబు, రాయి కిషోర్ బాబు, రాయి సమత, దేగల ప్రసన్న కుమారి, తుని ఫీల్డ్ కౌన్సిల్ మాజీ ప్రెసిడెంట్ తాటిపాక వెంకట్రావు, సంఘ పెద్దలు, యూత్ సభ్యులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.



## ఘనంగా జనసేన నాయకుడు అప్పికట్ల కుమార్ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, విస్సన్నపేట** విస్సన్నపేట జనసేన పార్టీ సీనియర్ నాయకులు , కుమార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత అప్పికట్ల కుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కటింగ్ నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు డాబా శ్రీనివాసరావు, కుక్కపు వెంకట నాగమల్లేశ్వరరావు, కంభంపాటి బద్రి, జనసేనా నాయకులు మనుబోలు శ్రీనివాసరావు నందమూరి వెంకటేశ్వరరావు పలువురు ఉపాధ్యాయులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు..ం



## 18న నరసరావుపేటలో జాబ్ మేళా

**అక్షర విజేత నర్సరావుపేట**
పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18న నరసరావుపేటలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా అభివృద్ధి సంస్థ అధికారి సంజీవరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని 1500 ఉద్యోగాలు ఉన్నాయన్నారు. అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు: కలెక్టర్

**అక్షర విజేత నర్సరావుపేట**
పల్నాడు :ఈనెల 16న కలెక్టరేట్లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ఆయన మాటా ్లడుతూ.. మిలాద్–ఉన్–నబీ పర్వ దినాన్ని పురస్క రించుకుని ప్రభు త్వం సెలవు ప్రకటిం చింద న్నారు. ఈ సంద ర్భంగా పల్నా డు జిల్లా కలెక్టరేట్లో సోమ వారం నిర్వహిం చవలసిన "ప్రజా సమ స్యల పరిష్కార వేదిక" కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.



## ఎమ్మిగనూరు డీఎస్పీగా ఉపేంద్ర బాబు!

**అక్షరవిజేత ఎమ్మిగనూరు:**
ఎమ్మిగనూరు డీఎస్పీగా ఎం.ఉపేంద్ర బాబును ప్రభుత్వం నియమించింది. ఎమ్మిగనూరులో పనిచేస్తున్న డీఎస్పీ సీతారామయ్య కొన్ని రోజులుగా మెడికల్ లీవ్లో ఉన్నారు. తాజాగా ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో సీతారామయ్య ను గుంటూరుకు బదిలీ చేసి, అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఉపేంద్ర బాబును ఎమ్మిగనూరుకు బదిలీ చేసింది. ఈయన గతంలో కర్నూలు సీ.సీ.ఎస్ సీఐగా విధులు నిర్వహించారు.



## జగ్గయ్యపేట వరద బాధితులకు

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ విస్సన్నపేట నిత్యావసరాలు అందుచేత

**అక్షర విజేత, కృష్ణా జిల్లా బ్యూరో**
విస్సన్నపేట మండల కేంద్రం నుండి తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు చేతుల మీదుగా జగ్గయ్యపేట కృష్ణా నది పరివాహక ప్రాంత వరద బాధితులకు అందించేందుకు తరలిన విస్సన్నపేట చాంబర్ ఆఫ్ కామర్స్ సేకరించిన నిత్యవసర సరుకులు గణేష్ నిమజ్జన వాహనాల రద్దీ తో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య కు అప్పగించినట్లు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కుక్కడపు ప్రసాదరావు ఆదివారం తెలిపారు డోర్ టు డోర్ పంపిణీ చేసే లక్ష్యంగా దాతల సహకారంతో రూ.2 లక్షల విలువ గల దుప్పట్లు,బియ్యం ,ఆయిల్ ప్యాకెట్లు వివిధ రకాల వస్త్రాలు ఆయనకు అందచేశారు.ఈ కార్యక్రమంలో కె. శ్రీరాం బాబు, హనుమాన్ వెంకటరత్నం లడ్డు శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

